క్లుప్తంగా

ఓటరు, వార్డుల జాబితాపై అభ్యంతరాలకు అవకాశం

శంషాబాద్ రూరల్: మండల పరిధిలోని ఎంపీటీసీ, జడ్పీటీసీ–2025 ఎన్నికలకు సంబంధించి డ్రాఫ్ట్ ఫొటో ఎలక్టోరల్ రోల్స్, డ్రాఫ్ట్ పోలింగ్ స్టేషన్‌ల వివరాలను శనివారం ప్రదర్శించారు. పంచాయతీ కార్యాలయాలు, మండల ప్రాదేశిక నియోజకవర్గ గ్రామ పంచాయతీ, ఎంపీడీఓ కార్యాలయం వద్ద వీటిని ఏర్పాటు చేశారు. వార్డులు, గ్రామ పంచాయతీలు, పోలింగ్ స్టేషన్‌లపై ఏవైనా అభ్యంతరాలు ఉంటే ఈ నెల 8వ తేదీ సాయంత్రం 5 గంటల లోపు ఎంపీడీఓ కార్యాలయంలో సమర్పించాలని ఎంపీడీఓ మున్నీ తెలిపారు.

ఘనంగా బొడ్రాయి పూజలు


వట్టినాగులపల్లిలో పూజలు చేస్తున్న ప్రజలు

మణికొండ: నార్సింగి మున్సిపాలిటీ, వట్టినాగులపల్లిలో బొడ్రాయి వార్షిక పూజలను శనివారం ఘనంగా నిర్వహించారు. బొడ్రాయిని ప్రతిష్ఠించి రెండు సంవత్సరాలు కావటంతో శనివారం గ్రామస్థులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ సి.హెచ్.అనంతరెడ్డి, మాజీ ఎంపీటీసీ సభ్యుడు జి. నగేష్‌యాదవ్ మాట్లాడుతూ... గ్రామాన్ని సుభిక్షంగా ఉంచటంతో బొడ్రాయి ప్రధానమైందని, గతంలో ఉన్నది భూమిలోకి కూరుకుపోవటంతో రెండు సంవత్సరాల క్రితం కొత్తది ప్రతిష్ఠించామన్నారు. కార్యక్రమంలో గ్రామపెద్దలు, యువకులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా ముగిసిన గణేశ్ నిమజ్జనోత్సవం

బండ్లగూడ: గణేశ్ విగ్రహాల నిమజ్జనోత్సవాలు సురక్షితంగా... ప్రశాంతంగా నిర్వహించామని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కమిషనర్ శరత్‌చంద్ర అన్నారు. శనివారం ఉదయం కార్పొరేషన్ పరిధిలోని గణేశ్ నిమజ్జనాల కేంద్రాలైనా పీరంచెరువు, కిస్మత్‌పూర్‌లోని ఈసీ వాగులను ఆయన సందర్శించారు. గణేశ్ ప్రతిమల నిమజ్జన ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ... భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా తగు జాగ్రతలు చేపట్టామన్నారు. కార్యక్రమంలో అసిస్టెంట్ శ్రీనివాస్, శ్రీశైలం, కిష్టయ్య సాయిరాంగౌడ్, సుధాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

దేవాలయ అభివృద్ధికి చేయూత

మణికొండ: పుప్పాలగూడ రెవెన్యూ పరిధిలో ఉన్న భూ మహాలక్ష్మి దేవాలయం అభివృద్ధికి మణికొండ మున్సిపాలిటీ వాసవి కపుల్స్ క్లబ్ తన వంతుగా ఆర్థిక సాయం అందించింది. శనివారం జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న క్లబ్ జిల్లా గవర్నర్ డాక్టర్ అనంతం చేతుల మీదుగా రూ. 25 వేలకు సంబంధించిన చెక్కును అందజేశారు. దేవాలయంలో నూతన ఫ్లోరింగ్ పనులకు వాటిని వినియోగించాలని కోరారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ... తమ వాసవి సంస్థలు ప్రజాశ్రేయస్సును కోరి అనేక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. దేవాలయాల నిర్మాణాలు, అభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తున్నామన్నారు. జిల్లా ప్రోగ్రాం అధికారి నాగరాజు, జిల్లా కోశాధికారి నవీన్‌కుమార్, మణికొండ కమిటీ అధ్యక్షుడు వంశీకృష్ణ, కార్యదర్శి జగదీశ్వర్, కోశాధికారి శిరీష తదితరులు పాల్గొన్నారు.




మణికొండ పంచవటి కాలనీ లడ్డూలను రూ. 9.15 లక్షలకు భాస్కర్‌రావు, రూ. 5.25 లక్షలకు హర్ష, రూ. 3.10 లక్షలకు స్వప్న


వినాయకనగర్ లడ్డూను రూ. 4.11 లక్షలకు కస్తూరి వెంకటేశ్


నార్సింగి చిదంబేశ్వర భక్త సమాజం రూ. 3.05 లక్షలకు విశాల్‌యాదవ్


నెక్నాంపూర్ బాబు జగ్జీవన్‌రాం యూత్ లడ్డూను రూ. 1.80 లక్షలకు నరేష్


కోకాపేట ఎస్‌వీఎస్ యూత్ లడ్డూను రూ. 4 లక్షలకు ముంగి భుజంగరెడ్డి


అత్తాపూర్ శివనగర్ యూత్ అసోసియేషన్ రూ. 1.21 లక్షలకు దక్కించుకున్న రావుల హర్ష, బైరెడ్డి మనోజ్, నిర్వాహకులు తిరుమలేశ్, సుధాకర్‌రెడ్డి

గణేశ్ లడ్డూల వేలంపాటలు..
సరికొత్త ధరల్లో...!

రాజేంద్రనగర్ జోన్ బృందం: వినాయక చవితి పర్వదినాన ప్రతిష్ఠించి 11 రోజుల పాటు ప్రత్యేక పూజలు అందుకున్న గణనాథుల చేతుల్లోని ప్రసాదం లడ్డూల వేలంపాటలు గత సంవత్సరం రికార్డులను తిరగరాశాయి. వాటిని దక్కించుకునేందుకు వందలాది మంది పోటీ పడటంతో అవి రూ. లక్షలు పలికాయి.

- రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలో శనివారం చివరి రోజు వినాయకులకు పూజలు నిర్వహించి, అన్నదానాలు నిర్వహించి సాయంత్రం నిమజ్జనానికి తరలివెళ్లారు. అంతకు ముందు లడ్డూల వేలం పాటలను నిర్వహించారు. ప్రతి వినాయకు మండపంలో గత సంవత్సరం కంటే ఎక్కువ ధరకే వాటిని పలువురు దక్కించుకున్నారు. వినాయకుడి లడ్డూలను వేలం పాటలో కొనుగోలు చేస్తే తమకు అంతా మంచే జరుగుతుందనే నమ్మకంతో కొనుగోలు చేశామని పలువురు స్పష్టం చేశారు.


శంషాబాద్ వివేకానందకాలనీలో రూ. 4 లక్షలకు మాజీ జెడ్పీటీసీ నీరటి తన్వీరాజు


శంషాబాద్ సాతంరాయిలో రూ. 1.1 లక్షలకు రవీందర్‌గౌడ్


బాబుల్‌రెడ్డినగర్‌లో రూ. 3.01 లక్షలకుఉమాకాంత్


దుర్గాహిల్స్‌లో రూ. 1.63 లక్షలకు వెంకట్‌రావు...


బండ్లగూడ జాగీర్ దత్తాత్రేయ కాలనీలో నిమజ్జనానికి తరలుతున్న గణపయ్యలు


బాబుల్‌రెడ్డినగర్‌లో రూ. 5,55,555లకు బండారు శ్రీనివాస్...


లక్ష్మీగూడ హౌసింగ్‌బోర్డ్ కాలనీలో రూ. 1.56 లక్షలకు రమేష్ ముదిరాజ్, కరుణాకర్


అత్తాపూర్‌లోని శ్రీరఘువీర్ భక్తసమాజం లడ్డూను రూ. 3.37 లక్షలకు విశ్వనాథ్‌గౌడ్...


అత్తాపూర్ లడ్డూను వేలంలో పొందిన రఘువీర భక్తసమాజం సభ్యులు



శివసాయి నగర్‌లో లడ్డూ.. కండువా వేలం

బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బైరాగిగూడ శివసాయి నగర్‌లో గణేశ్ నిమజ్జనోత్సవాలు వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా నిర్వహించిన వేలంలో గణపతి కండువాను రూ. 10,200లకు సంతోష్ దక్కించుకున్నారు. అలాగే గణేశ్ లడ్డూ ప్రసాదాన్ని రూ. 2,51,116లకు గోవర్ధన్‌రెడ్డి దక్కించుకున్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన పలు పోటీల్లో గెలుపొందిన చిన్నారులకు బహుమతులను ప్రదానం చేశారు. అనంతరం నిమజ్జనోత్సవాలు ముగిశాయి. వేడుకల్లో కాలనీ అసోసియేషన్ ప్రెసిడెంట్ రంగస్వామి, ప్రతినిధులు రమణారెడ్డి, రామారావు, పార్శి వెంకటర్, డి.సురేష్‌కుమార్‌రెడ్డి, కాలనీవాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. – రాజేంద్రనగర్

నృత్యం.. నయనానందకరం


నాట్య ప్రదర్శనలో చిన్నారులు

బండ్లగూడ: బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి గిరిధారి మురారిలో నివసిస్తున్న ప్రముఖ భరత నాట్య గురువు ప్రియాంక చెల్లావర్ వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా తన శిష్యులతో ఘనంగా నాట్య ప్రదర్శన నిర్వహించారు. కార్పొరేషన్ పరిధిలోని విజయ గణపతి ఆలయ కమిటీ సభ్యుల పర్యవేక్షణలో నాట్య ప్రదర్శన చేపట్టారు. టేశకౌతువం, గణేశస్తుతి, శ్యామలే మీనాక్షి నోట్టుస్వరంతో పాటు చిన్నారులు చేసిన సీతా కల్యాణం భలే ప్రేక్షకులను అమితంగా అకట్టుకున్నాయి. చిన్నారులు శాంభవి, నైరా, నిర్వి, సాక్షి, గౌరి, సింధు, శ్వాని, శ్రీజ ప్రదర్శనలో పాల్గొన్నారు. స్థానికులు, భక్తులు ప్రదర్శనలను ఆసక్తిగా తిలకించారు.


మణికొండ వెంకటేశ్వర కాలనీ వినాయకుడి పూజలో బీఆర్ఎస్ నాయకులు


అలకాపూర్ ఎంజీ పార్కులో...


మణికొండ నుంచి హుస్సేన్ సాగర్‌కు...

బైబై గణేశా...

- గంగమ్మ ఒడికి చేరిన గణనాథులు
- ఘనంగా వీడ్కోలు పలికిన భక్తులు
- ఆట, పాటలతో సందడిగా ఊరేగింపులు
- ప్రశాంతంగా ముగిసిన నిమజ్జనోత్సవం

మణికొండ: వినాయక చవితి పండగ సందర్భంగా మండపాలకు వచ్చిన గణనాథులు 11 రోజుల పాటు భక్తుల పూజలు అందుకుని శనివారం గంగమ్మ ఒడికి చేరారు. రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలోని మణికొండ, నార్సింగి, శంషాబాద్ మున్సిపాలిటీలు, రాజేంద్రనగర్ గ్రేటర్ సర్కిల్‌లోని ఐదు డివిజన్‌లు, బండ్లగూడ మున్సిపల్ కార్పొరేషన్, శంషాబాద్ మండల పరిధిలోని గ్రామాలలో శనివారం వినాయక నిమజ్జనం ప్రశాతంగా ముగిసింది. అంతకు ముందు వినాయక మండపాలలో జోరుగా లడ్డూల వేలం పాటలు జరిగాయి. రాత్రి 10 గంటల తరువాత వినాయక విగ్రహాలు గ్రామాలు దాటి సమీపంలోని చెరువులకు కొన్ని నగరంలోని హుస్సేన్‌సాగర్‌కు మరికొన్ని తరలివెళ్లాయి.



నెక్నాంపూర్, రాజేంద్రనగర్ చెరువుల్లో గణనాథులను నిమజ్జనం చేస్తున్న దృశ్యం


రాజేంద్రనగర్‌లో బందోబస్తు విధులో అదనపు డీసీపీ, పోలీసులు


డీసీపీ శ్రీనివాస్‌ను సత్కరిస్తున్న గణేశ్ ఉత్సవ సమితి నాయకులు